RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | సోమవారం 4 అక్టోబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 175 | పేజీలు: 4 | వెల: రూ.5/-



## బీసీ కులగణనకు డెడికేషన్ కమిటీ

సీఎం రేవంత్ ఆదేశాలు

2లో..




## ఏడాదికి ఫ్రీగా రెండు గ్యాస్ సిలిండర్లు

### మహిళలకు నెలకు రూ.2,100

ఝార్ఖండ్ ఓటర్లపై బీజేపీ వరాల జల్లు

ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

ఓటర్లపై హామీల వర్షం- విపక్షాలపై విమర్శలు

న్యూఢిల్లీ (ప్రభాత సూర్యుడు): ఝార్ఖండ్అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. 'గోగో దీదీ పథకం' కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థిక భరోసా ఇస్తామని తెలిపింది. దీపావళి, రక్షాబంధన్ కానుకగా ఏడాదికి ఉచితంగా రెండు ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ప్రకటించింది. ఝార్ఖండ్ యువతకు 2.87 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలతో సహా 5 లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు రాంచీలో బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా సంకల్ప్ పత్ర పేరిట పార్టీ మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, సంజయ్ సేథ్, బీజేపీ ఝార్ఖండ్అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ పాల్గొన్నారు.

**'వారిని జైలుకు పంపుతాం'**

ఝారండ్లో బీజేపీ అధికారంలోకి వస్తే పోటీ పరీక్షల పేపర్ లీకేజీలపై సీబీఐ, సిట్ విచారణ జరుపుతామని అమిత్ షా హామీ ఇచ్చారు. పేపర్ లీకేజీకి పాల్పడినవారిని జైలుకు పంపుతామని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు, గనుల కారణంగా నిర్వాసితులైన ప్రజలకు పునరావాసం కోసం కమిషన్ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సర్వామతపరమైన కోడ్ అంశంపై చర్చించి, తగిన నిర్ణయం తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు.

**'సోరెన్ సర్కార్ హయాంలో గిరిజనులకు భద్రత లేదు'**

దేశంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైన రాజకీయ పార్టీ బీజేపీయేనని కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. మేనిఫెస్టో

..మిగతా 2లో

# తెలంగాణలో త్వరలో నూతన ఎనర్జీ పాలసీ

## సంకేతాలు ఇచ్చిన డిప్యూటీ సీఎం

హైదరాబాద్ (ప్రభాత సూర్యుడు): త్వరలో నూతన ఎనర్జీ పాలసీని తీసుకు వచ్చేందుకు తెలంగాణ సర్కారు సన్నాహాలు చేస్తోంది. నూతన ఎనర్జీ పాలసీతో అన్ని వర్గాలకు ఉపయుక్తంగా ఉండేలా రూపకల్పన జరుగుతోంది. ఇందుకోసం విద్యుత్ రంగంలో నిష్ణాతులు మేధావులు ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈమేరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో 35 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన వైటీపీఎస్ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలు సందర్శించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ కు రామగుండం నుండి సరఫరా అయ్యే బొగ్గు గూడ్స్ వ్యాగిన్కు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు. ప్లాంట్ ను సందర్శించిన మంత్రులు పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ ఆయిల్ సింక్రనైజేషన్ ను మంత్రులు ప్రారంభించారు. ఇప్పటికే రెండవ యూనిట్ను సెప్టెంబర్ 11న సింక్రనైజేషన్ను ప్రారంభించారు. త్వరలో ఎనర్జీ పాలసీని తీసుకు రానున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నూతన పాలసీపై అసెంబ్లీలో చర్చిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఈ నూతన



పాలసీని తీసుకువస్తున్నట్లు భట్టి వెల్లడించారు. 2034-35 నాటికి రాష్ట్రంలో 31,809 మెగావాట్ల విద్యుత్ డిమాండ్కు అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దీనికి అనుగుణంగా విద్యుత్ ఉత్పాదకతను పెంచుతామని చెప్పారు. రాష్ట్ర అవసరాలకు కొరత లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తికి సంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని భట్టి తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ద్వారా 2025 మార్చి నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి గ్రీడ్ కు అనుసంధానం చేస్తామని అన్నారు.

# పైసా పైసా కూడబెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్ (ప్రభాత సూర్యుడు): బీఆర్ఎస్ చేసిన నిర్వాకం వల్ల పైసా పైసా కూడబెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి కేసీఆర్ ఫామ్హౌజ్లో పడుకున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారు. రాష్ట్రంలో

..మిగతా 2లో



## టీటీడీ ఛైర్మన్ కొత్త నిర్ణయం..

## రాజాసింగ్ స్పందన

### అసదుద్దీన్ ఒవైసీకి ఘాటు కౌంటర్

హైదరాబాద్ (ప్రభాత సూర్యుడు): టీటీడీ ఛైర్మన్గా నియమితులైన బీఆర్ నాయుడు ఇటీవల చేసిన కామెంట్లపై సర్వత్రా చర్చ నడుస్తోంది. తిరుమలలో పనిచేసే ప్రతి ఒక్కరూ హిందువై ఉండాలని.. ఆయన చేసిన ప్రకటనపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీ కొత్త ఛైర్మన్ బీఆర్ నాయుడు తీసుకున్న నిర్ణయం సరైనదేని తమ మద్దతు ప్రకటించారు. ఇదే సమయంలో ఆ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీకి ఘాటు కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు కొత్త ఛైర్మన్గా నియమితులైన బీఆర్ నాయుడు.. ఇటీవల చేసిన కామెంట్లపై సర్వత్రా చర్చ జరుగుతోంది. తిరుమలలో పని చేసే సిబ్బంది అందరూ హిందువులే ఉండాలని బీఆర్ఎస్ నాయుడు ఇటీవల ప్రకటించారు. దీనిపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. తిరుమలలో పూర్తిగా

..మిగతా 2లో

# తెలంగాణకు రెండో రాజధాని

## అందుబాటులోకి మరో ఎయిర్పోర్ట్

వరంగల్ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తాం

కేంద్రం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తాం

మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

వరంగల్ (ప్రభాత సూర్యుడు): భద్రకాళి అమ్మవారి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లాలోని భద్రకాళి అమ్మవారిని నేడు దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి, మాడవీధుల అభివృద్ధి పనులపై కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలయ మాఢవీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. అదేవిధంగా ఇక్కడి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని చెప్పారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు. సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి చెప్పారు. మరోవైపు జలాశయానికి సంబంధించిన వివరాలను అధికారులను అడగగా సరిగా స్పందించకపోవడంతో అధికారుల తీరుపై మంత్రి మండిపడ్డారు.

రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి : ఈ క్రమంలోనే మంత్రి రాష్ట్ర రాజధాని అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. వరంగల్ను రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామంటూ వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు నగరంలోని పలు అభివృద్ధి పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. త్వరలోనే నగరంలోని కాళోజీ కళా క్షేత్రాన్ని ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు.



## వక్ఫ్ సవరణ బిల్లుకు

## వైసీపీ వ్యతిరేకం



అమరావతి, (ప్రభాత సూర్యుడు): విజయవాడలో వక్ఫ్ పరిరక్షణ మహా సభలో వైసీపీ నేత విజయసాయి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సంప్రదాయాలకు విరుద్ధంగా వక్ఫ్ సవరణ బిల్లును వైసీపి వ్యతిరేకిస్తోందని అన్నారు. వైఎస్ జగన్ ఎప్పుడూ ముస్లింలకు అండగా నిలుస్తారని తెలిపారు. ఈ బిల్లును క్యాబినెట్లో ప్రవేశపెట్టినప్పుడు టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు వ్యతిరేకించలేదు.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 ప్రకారం ఏ మంత్రి విబేధించినా మంత్రి పదవికి రాజీనామా చేసి బయటకు రావాల్సి ఉంటుంది.. కానీ ఈ బిల్లుని రామ్మోహన్ నాయుడు ఆమోదించారని విజయసాయి రెడ్డి తెలిపారు. వక్ఫ్ సవరణలో 8 అంశాలను వైసీపీ వ్యతిరేకించింది.. వైసీపీ తరఫున తాము డీసెంట్ నోట్ కూడా

..మిగతా 2లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# పైసా పైసా కూడబెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**

అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీని తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 2034-38 నాటికి 35,800 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి అవసరం ఉంటుందని అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అనుభవజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు వైసీపీ వ్యతిరేకం

**మొదటి పేజీ తరువాయి...**

ఇచ్చామని పేర్కొన్నారు. ముస్లింల తరపున వైసీపీ ఎప్పుడూ నిలపడే ఉంటుందని తెలిపారు. వక్ఫ్ బోర్డుకు ఎలా ఆదాయం పెంచాలో.. ఎలా ఖర్చు పెట్టాలో అధికారం ఉంటుంది.. కానీ ఆ అధికారాలను తొలగించాలనే అంశాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని విజయసాయి రెడ్డి తెలిపారు. కామన్ ఫండ్‌ని ఏడు నుంచి ఐదు శాతానికి తగ్గించడానికి కూడా వైసీపి వ్యతిరేకమన్నారు. అలాగే.. రైల్వే శాఖకు 4.88 లక్షల హెక్టార్లకు పైగా భూమి ఉంది.. ఆ భూముల్లో చాలాభాగం వక్ఫ్ బోర్డు ఆక్రమించుకుందంటూ కొందరు చేస్తున్న ఆరోపణలు తప్పని చెప్పారు. కుట్ర పూరితంగా వక్ఫ్ బోర్డు మీద ఈ ఆరోపణలు చేస్తున్నారు.. ఈ ఆరోపణలను వైసీపి ఖండిస్తోందని విజయసాయి రెడ్డి అన్నారు. వక్ఫ్ బోర్డు భూములే 50% ఆక్రమణలకు గురయ్యాయి.. 9.40 లక్షల ఎకరాల భూములు వక్ఫ్ బోర్డుకు ఉంటే అందులో 5 లక్షల ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. ఢిల్లీ, మహారాష్ట్రలో ఎక్కువ భూములను ఆక్రమించారు.. ఆ ఆక్రమణదారులకే భూములను కట్టబెట్టాలనే నిర్ణయాన్ని వైసీపీ వ్యతిరేకిస్తుందని విజయసాయి అన్నారు. ముస్లిం సంస్థలకు నాన్ హిందువులు విరాళాలు ఇవ్వకూడదన్న బిల్లును తాము వ్యతిరేకిస్తున్నామని.. ముస్లింలు ఇతరులకు విరాళం




ఇవ్వవచ్చు, ఇతరులు మాత్రం వక్ఫ్ బోర్డుకు ఇవ్వకూడదనటం చాలా అన్యాయమన్నారు. అలాగే.. వక్ఫ్ బోర్డు సీఈవోగా గతంలో ముస్లింలే ఉండేవారు.. ఇప్పుడు నాన్ ముస్లింలు కూడా సీఈవోగా ఉండొచ్చని ఈ బిల్లులో నిర్ణయం తీసుకోవటాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ముస్లింల హక్కులకు భంగం కలిగిస్తే తాము సహించమని.. జగన్ ఆదేశాలతో తాము ముస్లింల హక్కుల కోసం పోరాడతామని తెలిపారు.

# బీసీ కులగణనకు డెడికేషన్ కమిటీ

## సీఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రభాత సూర్యుడు):** తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. జూబ్లీహిల్స్ నివాసంలో బీసీ కులగణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా.. తెలంగాణలో బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. రేపటిలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్.. అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం చెప్పుకొచ్చారు. కులగణనపై ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవన్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు రేపటిలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

### టీటీడీ చైర్మన్ కొత్త నిర్ణయం..

# రాజాసింగ్ స్పందన

**మొదటి పేజీ తరువాయి...**

హిందువులే పనిచేయాలనడం సరైన నిర్ణయమేనని రాజాసింగ్ తమ మద్దతు ప్రకటించారు. టీటీడీ కొత్త ఛైర్మన్ బీఆర్ నాయుడు మంచి నిర్ణయం తీసుకున్నారని రాజాసింగ్ అభినందించారు.

ఇదే క్రమంలో ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఘాటు కౌంటర్ ఇచ్చారు. అయితే.. టీటీడీలో, కాశీ బోర్డులో హిందూయేతరులకు స్థానం లేనప్పుడు వక్ఫ్ బోర్డులో మాత్రం ఇతరుల ప్రమేయం ఎందుకంటూ అసదుద్దీన్ ఇటీవల ప్రశ్నించారు. టీటీడీలో అన్యమస్తులు ఉండొద్దని చెప్తున్నారని... అలాంటప్పుడు వక్ఫ్ బోర్డులో కూడా నాన్ ముస్లింలను ఎలా నియమిస్తారంటూ అసదుద్దీన్ ప్రశ్నించారు. ముస్లిమేతరులను చేర్చాలనే ఉద్దేశంతోనే మోడీ సర్కార్ వక్ఫ్ బోర్డు సవరణలు తీసుకొచ్చిందని ఆరోపించారు.

కాగా.. అసదుద్దీన్ చేసిన ఈ వ్యాఖ్యలపై రాజాసింగ్ స్పందించారు. వక్ఫ్‌బోర్డ్‌తో టీటీడీని పోల్చడం ఎంతమాత్రం సరికాదన్నారు. 1947లో అసలు వక్ఫ్‌బోర్డ్‌కు ఎన్ని భూములు ఉన్నాయని రాజాసింగ్ ప్రశ్నించారు. హిందూ రైతుల నుంచి ముస్లింలు పెద్ద ఎత్తున భూములను కబ్జా చేశారని ఆరోపించారు. వక్ఫ్ భూములపై తర్వలో మంచి చట్టం రాబోతోందంటూ అసదుద్దీన్‌కు కౌంటర్ వేశారు.

అయితే.. కొత్తగా నియమితులైన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు.. ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో కేవలం హిందువులే పని చేయాలని బీఆర్ నాయుడు ప్రకటించారు. కాగా.. ఇప్పటికే టీటీడీలో ఉన్న ఇతర మతాలకు చెందిన సిబ్బందిని వేరే ప్రభుత్వ శాఖలకు పంపాలా..? వీఆర్ఎస్ ఇవ్వాలా అనే విషయాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పుకొచ్చారు. తిరుమలలో పనిచేసే ప్రతి ఒక్కరూ హిందువులై ఉండాలని.. అదే తన మొదటి ప్రయత్నం అవుతుందంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇందులో చాలా సమస్యలు ఉన్నాయని.. వాటిన్నింటినీ పరిశీలించాలని బీఆర్ నాయుడు తెలిపారు.


వెంకటేశ్వర స్వామి భక్తుడైన తనను టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా నియమించడం ఒక విశేషంగా భావిస్తున్నట్లు బీఆర్ నాయుడు తెలిపారు. తనకు బోర్డు సారథ్య బాధ్యతలు అప్పగించినందుకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వంలోని ఇతర నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# చెరువులోకి దూసుకెళ్లిన కారు

## ఎనిమిది మంది దుర్మరణం

**న్యూఢిల్లీ (ప్రభాత సూర్యుడు):** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. బలరాంపూర్ జిల్లాలో అదుపు తప్పి కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు. శనివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. సంఘటనా స్థలంలోనే పలువురు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. రాజ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుధా బాగీచా ప్రధాన రహదారిపై ఓ మలుపు వద్ద ఎస్‌యూవీ వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆరుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్‌తో పాటు మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతులు లారిమా నుంచి పొరుగునే ఉన్న సూరజ్‌పూర్ జిల్లాకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. అయితే, వాహనం వేగంగా వెళ్లడంతోనే నియంత్రణ కోల్పోయి చెరువులోకి దూసుకెళ్లినట్లు తెలిపారు. స్థానికుల సమాచారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని క్రేన్ సహాయం బయటకు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో డ్రైవర్ సహా ఎనిమిది మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఓ మహిళ, మరో చిన్నారి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



# బంగ్లాదేశ్‌కు అల్టిమేటం

## ఏడో తేదీ లోపు బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సప్లయ్ నిలిపేస్తామన్న అదానీ పవర్

**న్యూఢిల్లీ (ప్రభాత సూర్యుడు):** పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ గట్టి షాక్ ఇచ్చింది. బకాయిలు చెల్లించక పోవడంతో బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా తగ్గించిన అదానీ పవర్.. బకాయిల చెల్లింపునకు గడువు పెట్టింది. ఈ నెల ఏడో తేదీ లోగా బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపేస్తామని అల్టిమేటం జారీ చేసింది. ప్రస్తుతం అదానీ పవర్ సంస్థకు బంగ్లాదేశ్ ప్రభుత్వం రూ.7,200 కోట్లు (850 మిలియన్ డాలర్లు) బకాయి ఉంది. ఈ బకాయి చెల్లింపు విషయమై బంగ్లాదేశ్ ప్రభుత్వ ఆధీనంలోని బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు, అదానీ పవర్‌కు మధ్య ఏమైనా సెటిల్మెంట్ జరిగిందా? అన్న విషయమై క్లారిటీ మిస్ అయ్యింది. బకాయిలు చెల్లించడంతోపాటు సెక్యూరిటీ ఆఫ్ పేమెంట్ కోసం సుమారు రూ.1500 కోట్ల (170 మిలియన్ డాలర్లు)కు అక్టోబర్ 31 లోగా లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేయాలని బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు అదానీ పవర్ డెడ్ లైన్ పెట్టింది. కృషి బ్యాంకు ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టింది. కానీ ఇది పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ లో భాగం కాదని బీపీడీబీ వర్గాలు తెలిపాయి. డాలర్ల కొరత వల్ల విద్యుత్ బకాయిలు చెల్లించక పోవడానికి మరో కారణం అని ఆ వర్గాల కథనం. ఫలితంగా అక్టోబర్ 31 నుంచి జార□ండ్ లోని గొడ్డా పవర్ ప్లాంట్ నుంచి 1496 మెగావాట్ల విద్యుత్ బదులు 724 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసింది. ఇటీవల రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్న బంగ్లాదేశ్ లో ఆర్థిక సమస్యలు కూడా ఉన్నట్లు కనిపిస్తున్నది. గత నెలలో సుమారు 90 మిలియన్ల డాలర్ల విద్యుత్ బిల్లుల బకాయిలను అదానీ పవర్ కు బీపీడీబీ చెల్లించినట్లు సమాచారం. నెలవారీ 90-100 మిలియన్ డాలర్ల విద్యుత్ బిల్లులకు కేవలం 20-50 మిలియన్ డాలర్లు మాత్రమే చెల్లిస్తూ రావడం వల్లే బకాయిలు పెరిగిపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్థిక, రాజకీయ సంక్షోభం నేపథ్యంలో బంగ్లాదేశ్ పవర్ సంస్థలు పవర్ పర్చేజింగ్ తగ్గించుకుంటున్నాయి. ఎన్టీపీసీతోకూడిన జాయింట్ వెంచర్ బంగ్లాదేశ్ ఇండియా ఫ్రెండ్ షిప్ పవర్ కంపెనీ సైతం బొగ్గు కొరత వల్ల సగానికంటే తక్కువ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నది. అదానీ పవర్ తయారు చేసే విద్యుత్ మీద యూనిట్ కు రూ.10-12 పలుకుతుంది. ఇండోనేషియా, ఆస్ట్రేలియాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బొగ్గుతో తయారు చేస్తున్న విద్యుత్ చార్జీలు కాస్త ఎక్కువగానే కనిపిస్తున్నాయి.

# ఏడాదికి ఫ్రీగా రెండు గ్యాస్ సిలిండర్లు

**మొదటి పేజీ తరువాయి...**



విషయంలో ఇతర పార్టీల కన్నా బీజేపీ భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను విస్మరించకుండా నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్ ప్రభుత్వ హయాంలో ఝూరండ్‌లోని గిరిజనులకు భద్రత లేదని విమర్శించారు. సంతాల్ పరగణాలో గిరిజనుల సంఖ్య నానాటికీ తగ్గిపోతోందని ఆరోపించారు.

"చొరబాటుదారులు ఝార్ఖండ్‌వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్లి చేసుకుంటున్నారు. ఇలాంటి వాటిని ఆపకపోతే ఝార్ఖండ్‌సంస్కృతి ప్రమాదంలో పడుతుంది. అలాగే ఆడబిడ్డలకు భద్రత ఉండదు. ఝూరండ్‌లో ఈ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చేవే కావు. రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ఎన్నికలు. చొరబాటుదారులు, అవినీతిని ప్రోత్సహించే ప్రభుత్వం కావాలా? అభివృద్ధి, సరిహద్దులను కాపాడే మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ కావాలా? ఝూరండ్‌లో బీజేపీ ప్రభుత్వం త్వరలో ఏర్పడుతుంది. చొరబాటుదారులను తరిమికొడతాం. అందుకు కొత్త చట్టాన్ని తెస్తాం. మహిళల నుంచి లాక్కున్న భూమిని తిరిగి వారికి ఇచ్చేస్తాం. ఝార్ఖండ్‌మహిళలకు భద్రత కల్పించడంలో హేమంత్ సోరెన్ విఫలమయ్యారు" అని అమిత్ షా ఆరోపించారు.

**'రాష్ట్ర ప్రజలు బీజేపీ హామీలను నమ్మరు'**

మరోవైపు, బీజేపీ మేనిఫెస్టోపై జేఎంఎం పార్టీ విమర్శలు గుప్పించింది. "బీజేపీ ఇచ్చిన హామీలను ఝార్ఖండ్‌ప్రజలు నమ్మరు. గతంలో బీజేపీ పాలనను రాష్ట్ర ప్రజలు చూశారు. వారి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదు. మహిళల అక్రమ రవాణా కూడా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి బొగ్గు రాయల్టీని ఇంకా ఇవ్వలేదు" అని జేఎంఎం నాయకురాలు మహువా విమర్శించారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com




## ఈనెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**అమరావతి, (ప్రభాత సూర్యుడు):** ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశాలు ఈనెల 11 నుంచి పది రోజులపాటు జరుగనున్నాయి. తొలి రోజు ఉదయం 11 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నవంబర్ 30తో ముగియనుంది. ఈ సందర్భంగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. వీటితో పాటు ఇతర బిల్లులను సభలో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనుంది. గత జులై నెలలో జరిగిన చివరి సమావేశాలు ఐదురోజుల పాటు కొనసాగాయి. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో సమావేశాలు జరిగాయి. బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగేందుకు అవకాశముంది. ముఖ్యంగా ఇటీవల వచ్చిన వరదల్లో బాధితులకు సహాయంతో పాటు, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యపై వైసీపీ ప్రభుత్వం కూటమి సర్కార్‌ను నిలదీసే సూచనలున్నాయి.

# శ్యాండిక్ పరిశ్రమతో 40 ఏళ్ల అనుబంధం

## సీఐటీయు-చుక్క రాములు

**హైదరాబాద్ (ప్రభాత సూర్యుడు):** పటాన్ చెరువు శాండిక్ పరిశ్రమ యాజమాన్యం కార్మికులతో 40 ఏళ్ల అనుబంధం ఉన్నదని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు, శాండిక్ పరిశ్రమ యూనియన్ అధ్యక్షుడు చుక్క రాములు ఆదివారం క్రీడల పోటీలను ప్రారంభిస్తూ మాట్లాడారు. పఠాన్ చెరువు మండల పోచారం గ్రామ పరిధిలో 1985 లో కంపెనీ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు కార్మికుల యూనియన్ ఎన్నికలలో ఏక ధాటిగా సి ఐ టి యు నే కార్మికుల మద్దతుతో ప్రతిసారి యూనియన్ ఎన్నికల్లో సిఐటియు గెలుస్తూ వచ్చిందని అన్నారు. పరిశ్రమ యాజమాన్యం తో పాటు కార్మికులతో సత్సంబంధంగా ఉండడం వల్ల కంపెనీలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పరిశ్రమను కాపాడుకుంటూ వచ్చామని అన్నారు. పరిశ్రమను స్థాపించి 40 సంవత్సరాలు అయిన సందర్భంగా వార్షికోత్సవ ఉత్సవాలను కార్మికులు ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. పరిశ్రమలో ఎప్పటికప్పుడు నూతన కార్మికులను భర్తీ చేసుకుంటూ, పరిశ్రమ నుండి సెలవు తీసుకుంటున్న



స్వాండిక్ పరిశ్రమ 40 సంవత్సరాల ఉత్సవాలను క్రీడలతో ప్రారంభిస్తున్న చుక్కా రాములు

కార్మికులకు కార్మిక చట్టాల ప్రకారం వారికి చెందే అన్ని బెనిఫిట్స్ ను సీఐటియు మధ్య వర్తృత్వం నిర్వర్తించి రావలసిన బకాయిలన్ని ఇప్పించి, కార్మికుల క్షేమం కై సీఐటియు పాటుతుందని అన్నారు. కార్మికుల హక్కులు, వాళ్ళ శ్రేయస్సు విద్య, వైద్యం తదితర అంశాలపై కార్మికుల పక్షాన సిఐటియు ఎప్పుడు ఉంటుందని అన్నారు.



## త్వరలో సర్పంచ్ ఎన్నికలు..!!

**ఓటు హక్కు లేదా..?**
**అయితే ఓటు నమోదుకు ఇదే లాస్ట్ డేట్..!!**
**తెలంగాణలో తర్వలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి.**
**ప్రస్తుతం బీసీ కుల గణనకు ఏర్పాట్లు జరుగుతుండగా.**

**కల్లూరు ప్రభాత సూర్యుడు** తర్వాత రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. అనంతరం ఎన్నికలకు నోటిఫికేషన్లు విడుదల చేయన్నన్నట్లు సమాచారం. కాగా.. రాష్ట్రంలో కొత్తగా ఓటు హక్కులేని వారికి నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. ఎస్ఎస్ఆర్-2025లో భాగంగా 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్తగా తమ ఓటుహక్కు కోసం నమోదు చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు.వీరితోపాటు ఓటర్ల జాబితాలో పేరు లేని 18 సంవత్సరాలు నిండినవారు కూడా నమోదుకు తెలంగాణ ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది.

# కల్లూరు సొసైటీపై కలెక్టర్ సీరియస్

**సీఈఓ పై వేటుకు రంగం సిద్ధం...???.. అవినీతిని దాచిపెట్టిన అధికారులా మజాకా**
**సిబ్బంది కమిషన్లపై అధికారులు కక్కుర్తి.. రికార్డులు ట్యాంపరింగ్ నిగ్గు తేల్చండి**

**కల్లూరు -ప్రభాత సూర్యుడు** కల్లూరు సొసైటీలో జరిగిన పలు అవినీతి అక్రమాలపై పలు దినపత్రికలో వచ్చిన కథనాలపై జిల్లా కలెక్టర్ సీరియస్ గా ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది. రైతులకు నిరంతర సేవలు అందిస్తూ సొసైటీ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం లక్ష్యంగా పనిచేయవలసిన అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై సమగ్ర విచారణ జరిపేందుకు జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చేరినట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది. సొసైటీలో జరిగిన పలు అవినీతి ఆరోపణలను బయటికి రావాలంటే 51 ఎంక్వయిరీ వేసి సమగ్ర విచారణ జరిగినట్లయితే సీఈఓ పై వేటు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. సొసైటీలో జరుగుతున్న అవకతవకలు అవినీతి పై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందిస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది. రెండు మూడు రోజులలో సొసైటీలో అవినీతి బహిర్గతం అయ్యేందుకు జిల్లా కలెక్టర్ డిసిఒ కు ఆదేశించే విధంగా చర్యలు ఉంటాయని స్పష్టమవుతుంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని,ఇటు పాలకవర్గాన్ని మోసం చేస్తూ చేసిన అవినీతి ధాన్యం కొనుగోలు ద్వారా వచ్చిన పది శాతం కమిషన్ సుమారు 12 లక్షలు కాజేశారని పలు ఆరోపణలు బహిర్గతం కావడంతో సీఈఓ కు ఉచ్చు బిగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అధికారుల మజాకా అన్నట్లుగా ముడుపులకు కక్కుర్తి పడిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం కనపడుతుంది. ప్రతి మూడు నెలలకు సంవత్సరంలో జరిగే ఆడిట్లలో అవినీతి ఆరోపణలపై ఆధారాలు స్పష్టంగా కనబడుతున్న అధికారులు ఎందుకు దాచి పెడుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉంది. ఎవరైతే తప్పుడు నివేదికలు సమర్పించి ఆడిట్ నిర్వహించారోవారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నట్లు




తెలుస్తుంది.అధికారులు వారిని కాపాడుకునే ప్రయత్నంలో ఆడిట్ రిపోర్ట్ లపై సమగ్ర విచారణ ఉన్నది ఉన్నట్లు జిల్లా ఉన్నతాధికారులకు ఇచ్చే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఆడిట్ రికార్డుల ప్రకారం 3 నెలలు సంవత్సర కాలంలో జరిగే అధికారులు చేసిన తనిఖీల్లో భాగంగా 2006లో ప్రస్తుత సీఈఓ గా ఉన్న బీరవెల్లి శ్రీనివాసరావు సబ్ స్టాఫ్ గా 2021 వరకు ఉన్నట్లు ఆడిట్ రికార్డులు బహిర్గతం కాబడ్డాయి. ఆడిట్ రిపోర్టులు ఆధారాలతో సహా చేతికందడంతో సీఈఓ అవినీతి బట్టబయలైందని నిగూడముగా ఉన్న రిపోర్టులు ఎలా బయటికి వచ్చాయని తలలు పట్టుకుంటున్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడన్న సామెతతో ధీమాగా ఉన్నాడు సిఈఓ శ్రీనివాసరావు. కానీ తలదన్నే వాడు ఒకడు ఉంటే తాటిని తన్నేవాడు ఒకడుంటాడని అన్న చందంగా డైరెక్టర్ కృష్ణ శెట్టి నరసింహారావు అవినీతి అక్రమాలు వెలికి తీయడంతో ఇలా అవినీతి అక్రమాలు బయటపడతాయని ఎవరు ఊహించలేదు. గతంలో పనిచేసిన సీఈవో చారి రాసిన సర్వీసు రికార్డులు సంబంధించిన విషయం బయటకు పోవడంతో ఇప్పుడున్న రికార్డులు క్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణ వినిపిస్తుంది. డైరెక్టర్లు, డైలీవేజ్ సిబ్బంది సొసైటీలో జరిగిన అవినీతి వారి జరిగిన అన్యాయంపై స్పందించడంతో కాసులకు కక్కుర్తి పడిన అధికారులు కూడా ఇరుకులో పడ్డారు. ట్యాంపరింగ్ ,కమిషన్ గోల్మాల్, తప్పుడు రికార్డుల సమాచారం పై జిల్లా కలెక్టర్ సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది అన్న సంకేతాలు వెలువడుతున్నాయి. తమను కాపాడుకునే ప్రయత్నంలో ఇంకా ఎన్ని అడ్డదారులు తొక్కుతారో విచారణ నుండి ఎలా తప్పించుకోవాలని చూస్తారో చూడాలి మరి. ఏది ఏమైనా కల్లూరు సొసైటీలో జరిగిన అక్రమాలపై తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు అన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఆసక్తి తో ఎదురుచూస్తున్నారు.



## పొంచి ఉన్న మరో అల్పపీడనం..

# రాష్ట్రంలో భారీ వర్షాలు

**హైదరాబాద్ (ప్రభాత సూర్యుడు):** రాష్ట్రవ్యాప్తంగా వారం, పది రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో అల్పపీడనం ముప్పు పొంచిఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 6, 7వ తేదీల్లో నైరుతి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు తెలిపింది. దీని ప్రభావంతో తమిళనాడు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. నవంబర్ రెండో వారంలో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం కూడా ఏర్పడే అవకాశం ఉందని ప్రకటించారు. దీని ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమతో పాటు.. తెలంగాణలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. తాజా అల్పపీడన ప్రభావంతో ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కాగా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో నవంబర్ లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

# ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ అడ్డుకుంటోంది



## మంద కృష్ణ మాదిగ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్ (ప్రభాత సూర్యుడు):** ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగ దాని ఉప కులాలు బాగుపడతాయని, ఉద్యోగాల్లోనూ సముచిత స్థానం లభిస్తుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ధర్మ యుద్ధ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సభలో మాట్లాడారు. 1994లో జులై 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాలో ఉన్న ఓ మారుమూల గ్రామంలో పుట్టిన ఎస్సీ వర్గీకరణ పోరాటం ఇప్పుడు ఢిల్లీ వరకు వెళ్లిందన్నారు. 2004లో ఎస్సీ వర్గీకరణకు కమీషన్ వేస్తే అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో మాలలదే పెత్తనం కొనసాగుతుందని. అందుకే ఆ పార్టీ ఎప్పుడూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. ముప్పై ఏళ్ల పోరాటాలను అమలు చేసుకోవడానికి మరో యుద్ధానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో ఆరుగురు ఎస్సీ వర్గీకరణకు మద్దతివ్వడంతో మాదిగ జాతి విజయం సాధించినట్లయిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభ సాక్షిగా ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తామని చెప్పి ఇప్పుడు మాదిగ జాతిని మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు.

### నవంబర్ 6 నుంచి తెలంగాణలో సమగ్ర సర్వే

తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 6నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే చేపట్టనుంది. ఈ మేరకు టీచర్లు, హెడ్మాస్టర్లు, ఇతర సిబ్బందిని సర్వేకు సిద్ధం చేశారు. అందుకోసం రాష్ట్రంలో నవంబర్ 6 నుంచి సమగ్ర సర్వే ముగిసేవరకు ఒంటి పూడ బడులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు సైతం విడుదల చేసింది. దాదాపు 50 ప్రశ్నలతో రూపొందించిన సర్వేను స్కూల్ సమయం ముగిసిన తరువాత ఉపాధ్యాయులు చేస్తారు. ఇందుకోసం వారికి ప్రత్యేకంగా శిక్ష ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ

## శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. నదీస్నానాలకు ప్రాధాన్యం

హైదరాబాద్ (ప్రభాత సూర్యుడు): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. శనివారం నుంచి కార్తీక ప్రవేశంతో శైవాలయాలు కిటకిటలాడాయి. అలాగే నదీతీరాలు, సముద్ర తీరాల్లో పవిత్ర స్నానాలకు ప్రజలు చేరుకున్నారు. నదీతీర శైవ క్షేత్రాలు కార్తికమాసం శోభను సంతరించుకున్నాయి. కార్తికమాసం తొలిరోజు కావడంతో శనివారం తెల్లవారుజాము నుంచి మహిళలు, భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మహాశివునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ముక్కంటి సన్నిధిలో దీపాలు వెలిగిస్తున్నారు. భద్రాచలంలో పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు.. కార్తిక దీపాలు వదులుతున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో కార్తిక పురాణ ప్రవచనం గావిస్తున్నారు. రాజన్న దర్శనానికి భక్తులు బారులు తీరారు. సాయంత్రం సామూహిక కార్తిక దీపోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గోదావరి, కృష్ణా తీరంలోని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువజామునే స్వామివారిని దర్శించుకున్న భక్తులు, కార్తిక దీపాలు వెలిగించారు. కాగా, కార్తికమాసం సందర్భంగా భక్తుల కోసం పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నది.

# సర్వేలో సమగ్రత లోపించరాదు



ఓ దశాబ్దం క్రితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత...కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సమగ్ర సర్వే అనేది ఒకటి చేపట్టారు. అప్పుడు ప్రజలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. ఇప్పుడు మరోమారు కులగణన చేపట్టబోతున్నారు. ఆనాటి సర్వే వివరాలు ఏమయ్యాయో అని నేటి ప్రభుత్వం చెబుతోంది. సర్వే వివరాలను కూడా ఏం చేశారో నాటి కెసిఆర్ సర్కార్ లోని అధికారులు కూడా చెప్పడం లేదు. ప్రభుత్వం అంటే ఇది కాంగ్రెస్, కెసిఆర్ వ్యవహారం కాదు. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారం . ఆనాడు సర్వేలో పాల్గొన్న అధికారులు ఉన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో నిలదీయాలి. అలాగే సర్వ ఏ వివరాలను పబ్లిక్ డాక్యుమెంట్ చేయాలి. కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రభుత్వాలు తమ ఇష్టానుసారంగా కార్యక్రమాలు చేపట్టడం, దాచి పెట్టడం సరికాదు. రోజు ట్విట్టర్ లేదా, మీడియా ముందు అనేక విషయాలు పంచుకుంటున్న కెటిఆర్, హరీష్ రావులు, వారి అనుచరగణం ఆనాటి సర్వే వివరాలను వెల్లడించాలి. ఎక్కడ ఏం చేశారో చెప్పాలి. ఇది ప్రజల డిమాండ్‌గా గుర్తించాలి. ఎందుకంటే ప్రభుత్వం బిసి కులగణనతో మారోమారు జనంలోకి వెళుతున్న వేళ గతంలో చేపట్టిన సర్వే వివరాలను వెల్లడించాలి. ఇదేమీ రహస్య డాక్యుమెంట్ కాదని గుర్తించాలి. అలాగే ఇది తమ వ్యక్తిగతం అనుకోవడానికి కూడా లేదు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 6వ తేదీ నుంచి ఇంటింటికి సమగ్ర సర్వే కు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దపడింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాల సర్వే ఆధారంగా కులగణనను చేపట్టనుంది. ఈ నేపథ్యంలోనే దీనికోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. అందులో భాగంగా ఇప్టపికే బిసి కమిషన్, పిసిసి ఎవరి స్థాయిలో వారు సమావేశాలు నిర్వహిస్తున్నారు. పనిలో పనిగా సర్వేలో అన్న వివరాఉల రాబట్టాలి. కులాలతో పాటు,ప్రజల ఆర్థిక స్థితిగతులు, నిరుద్యోగులు సంఖ్య, అక్షరాస్యుల సంఖ్య, రేషన్ కార్డుల వివరాలు ఇలా మొత్తం వివరాలు సేకరించాలి. దీంతో ప్రజలకు ఏ పథకం అందాలో..అందకూడదో కూడా తెలుసుకునే అవకాశం వస్తుంది. ప్రజల సొమ్ముతో అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ప్రభుత్వం..అవి సక్రమంగా పేదలకు అందుతున్నాయో లేదో కూడా తెలుసుకోవాలి. దుబారా అవుతుంటే గుర్తించాలి. ఇందిరమ్మ ఇళ్లు ఇసతామంటున్న క్రమంలో ఇళ్లు లేని వారి ఆర్థిక స్థితిగతులను కూడా గుర్తించాలి. ఈ సర్వే దేశానికి దిక్సూచి కావాలని కోరుకుంటున్న సిఎం రేవంత్ అందుకు అనుగుణంగానే సర్వేకు సంబంధించిన విధివిధానాలు ఉ ండేలా చూసుకోవాలి.అన్ని జిల్లాల్లో ఈ సర్వేపై సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ శ్రేణులను అందుకు సమాయత్తం చేయాలి. పిసిసి అధ్యక్షుడు ఇప్పటికే అన్ని జిల్లాల డిసిసి అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే డిసిసి అధ్యక్షులు, మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులు,టిపిసిసి ఆఫీస్ బేరర్లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, వ్యవసాయ మార్కెట్, దేవాలయ, గ్రంథాలయ కమిటీలు, సీనియర్ నాయకులు కూడా సర్వేలో పాల్గొని ఆయా జిల్లాల్లో కులగణన ప్రాధాన్యత, ప్రచార అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కులగణన కోసం ప్రభుత్వం ఇప్పటికే జీఓ నెం 199 ద్వారా బిసి కమిషన్ చైర్మన్‌గా నిరంజన్‌ను, రాపోలు జయ ప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మిలను మెంబర్లుగా నియమించింది. ఇక రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్ మెంట్‌ను నోడల్ డిపార్ట్ మెంట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో ఈ సర్వే కోసం ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇంటింటికి సమగ్ర సర్వే ,కులగణనను సంబంధించిన ప్రశ్నావళిని ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 56 ప్రధాన ప్రశ్నలతో పాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలను ఖరారు చేసింది. పార్ట్-1లో యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించి 58 ప్రశ్నలుండగా పార్ట్-2లో కుటుంబ వివరాలకు సంబంధించి 17 ప్రశ్నలున్నాయి. మొత్తం 7 పేజీల్లో వీటిని పూరించాల్సి ఉంటుంది. కుటుంబ యజమానితో పాటు కుటుంబంలోని సభ్యుల వ్యక్తిగత వివరాలను ప్రభుత్వం సేకరించనుంది. పార్ట్-1లో వ్యక్తిగత వివరాల్లో మతం, సామాజిక వర్గం, కులం, ఉప కులంతో పాటు మాతృభాష, వైవాహిక స్థితి, పాఠశాల రకం, విద్యార్హత, ఉద్యోగం, ఉపాధి, కుల వృత్తి, వార్షిక ఆదాయం, ఐటి రిటర్న్, స్థిరాస్తులు, ధరణి పాసుబుక్ నెంబర్, రిజర్వేషన్‌తో పొందిన ప్రయోజనాలు, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్దిపొందిన సంక్షేమ పథకాల పేర్లు, రాజకీయ నేపథ్యం, వలస వివరాలను సేకరిస్తారు. ఇందులో ఇంకా ఏమైనా వివరాలు అవసరమో గుర్తించాలి. ఈ గణన తెలంగాణ అభివృద్ధికి కేంద్రంగా కావాలి. ప్రభుత్వానికి ఓ సమగ్రమైన నివేదికలా ఉండాలి. ఏ కార్యక్రమం చేపట్టాలన్నా, పథకాలు రచించాలన్నా ఇదో నిఘంటువులా ఉండాలి. ఇకపోతే కుటుంబ వివరాలు పార్ట్-2లో నమోదు చేస్తారు. ఇందులో గత ఐదేళ్లలో తీసుకున్న రుణాల వివరాలు, పశుసంపద, స్థిరాస్తి, చరాస్తి వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృహం రకం, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్ వివరాలు తెలపాల్సి ఉంటుంది. ఆధార్ వివరాలు తప్పనిసరి కాదని ఇందులో స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే లాంటి ప్రశ్నలనే ప్రభుత్వం ఇందులో పొందుపరిచింది. అయితే ఆధార్ కూడా పొందు పర్చాలి. ఓటరు వివరాలను కూడా పొందుపరిస్తే మంచిది. గత ప్రభుత్వంలో జరిగిన సర్వేలో 8 అంశాలు, 94 ప్రశ్నలు చేరుస్తూ 2014 ఆగస్టు-19వ తేదీన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్రంలోని కోటి గృహాలు, 3.68 కోట్ల జనాభాకు సంబంధించి ఆర్థిక సామాజిక వివరాలను సేకరించింది. ఆ వివరాలు లేవంటున్నారు. అప్పటితో పోలిస్తే ఈ కులగణన సర్వేలో దాదాపు 90శాతం ప్రశ్నలు మళ్లీ పునరావృతం అయ్యాయి. కుటుంబసభ్యుల అనారోగ్య వివరాలు అందులో ఉండగా ఇప్పుడు కులాలకు సంబంధించిన ప్రశ్నలు అదనంగా ఉన్నాయి. గతంలో ఆధార్ వివరాల నమోదు తప్పనిసరి చేయగా ఇప్పుడు ఐచ్ఛికంగా ఉంచారు. అయితే సర్వే అన్నప్పుడు ఒక్కో కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలు తీసుకుంటేనే సమగ్రంగా ఉంటుంది. అలాగే భూములు, పశువువల వివరాలు కూడా కుటుంబ సభ్యుల ద్వారానే తెలుస్తాయి అవి కూడా సేకరించాలి. అప్పుడే సమగ్ర సర్వేకు అర్థం ఉంటుంది. ఈ దిశగా సర్వే విధానాలతో ముందుకు సాగితే మంచిది.



# తారాస్థాయికి అమెరికా అధ్యక్ష ఎన్నికలు

## జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై ప్రకటనలు
## పోటాపోటీగా విమర్శలతో పదునెక్కుతున్న ప్రచారం

అమెరికా అధ్యక్ష ఎన్నికలు తారాస్తాయికి చేరుకున్నాయి. మరి కొద్ద ఇరోజుల్లో ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో ప్రధాన అభ్యర్థులు ట్రంప్, కమలా హారిస్ ప్రచారం ఉధృతం చేశారు. తాజాగా దేశ ఆర్థిక విధానాలపై ప్రకటనలు చేస్తున్నారు. విదేవాంగ విధానంపైనా మాట్లాడు తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించి అధికారంలోకి వస్తే దేశంలో సరికొత్త ఆర్థిక అద్భుతాన్ని సృష్టిస్తానని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మిచిగాన్‌లోని డెట్రాయిట్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఆర్థిక విధానాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఆమె విఫల ఆర్థిక అజెండా కారణంగా ఇటీవలే ప్రైవేటురంగంలో 30 వేల ఉద్యోగాలు తుడిచి పెట్టుకు పోయాయన్నారు. తయారీరంగంలోనూ దాదాపు 50వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొన్నారు. హారిస్ అధికారంలోకి వస్తే ఆర్థికవ్యవస్థ విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 'హారిస్ విధానాలు దేశాన్ని నాశనం చేసేలా ఉన్నాయి. వాటివల్ల అమెరికన్ కార్మికులు మునిగిపోతున్నారు. ఆమె ఒక రాడికల్ లెఫ్ట్ మార్క్సిస్ట్, ఎఐఇని రద్దు చేస్తానని, మీ తుపాకులు జప్తు చేస్తానని ప్రతిజ్ఞ చేసింది. కాని నేను మాత్రం దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, పన్నులు తగ్గిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వేలకొద్దీ కర్మాగారాలను అభివృద్ధి చేస్తాను. నా పాలనలో హింసాత్మక నేరాలు జరగకుండా అణచివేస్తాను' అని పేర్కొన్నారు. దేశ సమస్యలే కాకుండా ప్రపంచదేశాల పరిస్థితులను నిరంతరం గమనిస్తుంటానని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నివారించడానికి, రష్యా- ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానన్నారు. మూడో ప్రపంచయుద్ధం రాకుండా నిరోధిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా సైన్యాన్ని బలోపేతం చేయడానికి, ఆధునికీకరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్షిపణి రక్షణ కవచాన్ని నిర్మిస్తామన్నారు. పిల్లలు, యువతకు దేశాన్ని, మన చరిత్రను, జెండాను గౌరవించడం నేర్పిస్తానన్నారు. జెండాను అగౌరవపరిచినవారికి ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తానని పేర్కొన్నారు. దేశ పౌరుల మతపరమైన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరిస్తానన్నారు. దేశ సరిహద్దులను కాపాడుకుంటూ అక్రమ వలసలను నివారిస్తామని ట్రంప్ అన్నారు. ఇకపోతే ట్రంప్ విధానాలను కమలా ఎండగుడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రజల్లో విద్వేషాలు రేకెత్తిస్తున్నారని డెమోక్రాటిక్ అభ్యర్థి కమలాహారిస్ అన్నారు. అమెరికాకు ట్రంప్ కంటే మెరుగైన అధ్యక్షుడు అవసరమని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక్కడి ప్రజల పాత్ర, బాధ్యతలను అర్థం చేసుకొనే వ్యక్తి వారికి కావాలని, ప్రపంచానికే ఆదర్శంగా కనిపించే నాయకుడు అమెరికా అధ్యక్షుడిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. కానీ ట్రంప్ అమెరికన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాకుండా తన రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకోవడంపై దృష్టిపెడతారని హారిస్ అన్నారు.

# 13న తిరుమలలో కైశిక ద్వాదశి

## సూర్యోదయానికి ముందే మాడవీధుల్లో ఊరేగింపు

తిరుమలలో నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరిం చుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది.పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది. కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. 14వ శతాబ్దంలో



ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

# శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు

## నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల నిలిపివేత

అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికంగా దివ్యమైనదిగా భావించే ఈ మాసంలో మల్లికార్జున స్వామివారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈనేపథ్యంలో నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల ను అధికారులు నిలిపివేశారు. అదేవిధంగా శని, ఆది, సోమవారాల్లో మలన్న స్పర్శదర్శనాన్ని కూడా బంద్ చేశారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయి. కార్తికమాసంలో దీపాలు వెలిగించడాన్ని భక్తులు శు భప్రదంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయ ఉత్తర మాఢ వీధుల్లో మట్టి దీపాలు వెలిగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. కావున భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీక మాసమంతా కూడా గర్భాలయ ఆర్జిత అభిషేకాలను పూర్తిగా నిలిపివేశారు. అలాగే కార్తీకమాస రద్దీ రోజులలో అనగా శని, ఆది, సోమ వారాలు శుద్ధ ఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలిపివేశారు. ఈ రద్దీ రోజుల్లో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలిపివేశారు.

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad - 500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215